ఆంధ్రజ్యోతి

20

వనపర్తి

శనివారం 19, ఆగస్టు 2017





వంట గదిలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

'కస్తూర్బా' నిర్వాహకులపై కలెక్టర్ మండిపాటు

- వీపనగండ్ల పాఠశాల సందర్శన
- పౌష్టికాహారం, సౌకర్యాలపై ఆరా..
- తీరు మార్చుకోవాలంటూ హెచ్చరిక

20



దృశ్యం పదిలం

- వందల ఏళ్లనాటి దృశ్యాలు శాశ్వతం
- డిజిటల్ రాకతో సులువైన ఫొటోగ్రఫీ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

• కథనం 20లో, చిత్రాలు మధ్య పేజీల్లో..

ఫొటో అంటే.. ఒక అందమైన దృశ్యాన్ని శాశ్వతంగా బంధించి కలకాలం పదిలంగా దాచుకొనేది.

ఫొటో అంటే.. నోటితో చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క చిత్రం ద్వారా వ్యక్తం చేసేది...

ఫొటో అంటే.. వందల ఏళ్లనాటి చరిత్రను, దృశ్యాలను ముందు తరాలకు అందించేది...

వంద ఏళ్ల క్రితం భారత స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన గొప్ప గొప్ప సమరయోధుల చిత్రాలు, వారి జ్ఞాపకాలు నేటి తరం వారు చూస్తున్నారంటే ఈ ఫొటోలు, దృశ్యాలే కారణం. ఫొటోగ్రఫీ అనేది ఊహలకు అందని ఒక అందమైన ప్రపంచం. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కొన్ని విషయాలను తెలుసుకుందాం.... • వనపర్తి

పాపికొండల్లో వనపర్తి రమేష్ తీసిన ఫొటోలు (బహుమతి పొందిన చిత్రాలు)

కృష్ణా జలాల కేటాయింపులో అన్యాయం

- పాలమూర్, రంగారెడ్డి జిల్లాల పరిస్థితి
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి

7

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెరుపుదాడులు

- నాటువైద్యుడి ఇంట్లో సోదాలు
- రూ.60 వేల మందుల స్వాధీనం
- కేసు నమోదు

7

స్వైన్‌ఫ్లూ.. ముప్పు!

- అమరచింత మండలంలో అధిక ప్రభావం
- ఇప్పటికే ఓ చిన్నారి బలి.. ఆస్పత్రిలో మరో ఇద్దరు
- ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాధి నివారణ
- జ్వరం ఎక్కువగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాల్సిందే..
- అంటువ్యాధి కావడంతో ఎక్కువగా విస్తరణ
- ఓపెన్ డ్రైనేజీతో అంతా అస్తవ్యస్తం
- కలెక్టరేట్ పక్కనే అపరిశుభ్ర వాతావరణం ఉన్నా పట్టించుకోని వైనం

• ఆంధ్రజ్యోతి, వనపర్తి

స్వైన్‌ఫ్లూ ఇది అంటువ్యాధి. దీని ముప్పు ముంచుకొస్తోంది. ఇటీవల వనపర్తి జిల్లా అమరచింత మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులకు ఈ వ్యాధి సోకగా అందులో శాలిని అనే చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిందే. దీనికంతటికీ ఓపెన్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారడమే. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం మరో కారణం.

3





ఎంపీడీవో కార్యాలయం పక్కన పేరుకుపోయిన చెత్త



సత్యసాయి మందిరం పక్కన పేరుకుపోయిన మురికి నీరు చెత్త చెదారం

వ్యాధి లక్షణాలు ఇలా..

స్వైన్‌ఫ్లూ వ్యాధి లక్షణాలు అన్నీ సాధారణ వ్యాధుల్లాగే ఉన్నా దాని ప్రభావం మాత్రం ఎక్కువగా ఉంటుంది. వేగంగా వ్యాపించే అంటువ్యాధి కావడంతో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. స్వైన్‌ఫ్లూ సోకిన వారికి జ్వరం, దగ్గు, జలుబు, గొంతులో గరగర, శరీరంలో నీరసం, ఒళ్లునొప్పులు ఉంటుంది. ఇది సోకడం వల్ల గర్భిణులు, చిన్న పిల్లలు ఎక్కువగా ఇబ్బందిపడే అవకాశాలుంటాయి. వ్యాధి సోకిన వారికి ఎక్కువ కండరాల్లో నొప్పి రావడం, పొడిదగ్గు, జ్వరం అధికస్థాయిలో ఉంటుంది. ముక్కు నొప్పిగా ఉండి, ఎక్కువగా కారుతుంటోంది. తలనొప్పి కూడా తీవ్రంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి

● జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని జిల్లా విద్యాశాఖ అదికారి సుశీందర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఎల్‌ఈపీ కార్యక్రమం ఎప్పటి నుంచి ప్రారంభించారు?

ఈ కార్యక్రమం ఆగస్టు 1వ తేది నుంచి ప్రారంభించాం. 60 రోజుల పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కొనసాగిస్తాం.

ఎంత మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు?

జిల్లావ్యాప్తంగా 200 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చాం. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత హెచ్‌ఎం, ఉపాధ్యాయులపైనే ఉంటుంది.

కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?

విద్యార్థులకు చదవడం, రాయడం, గణన చతుర్విదాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. చాలా మంది విద్యార్థుల్లో పాఠ్యాంశాలు చదివ గలిగినా విద్యార్థులు రాయలేని పరిస్థితి ఉంది. అందుకోసం ప్రతిఒక్క విద్యార్థికి చదవడం, రాయడం,గణన చతుర్విదాలపై తెచ్చేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది.

ఏ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇస్తారు?

ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్, ఎయిడెడ్ పాఠశాలల్లోని 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎల్‌ఈపీ కింద శిక్షణ ఇస్తారు.

విద్యార్థుల్లో సామర్థ్యం పెరిగిందని ఎలా గుర్తిస్తారు?

ప్రతి పదిరోజులకు ఒకసారి సామర్థ్యం పరీక్షలు నిర్వహిస్తాం. పరీక్ష ఫలితాల ఆధారంగా సామర్థ్యం పెరిగిందో లేదో గుర్తిస్తాం.

ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలి

● ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ చంద్ర

లీడర్ వాయిస్

వనపర్తి విద్యావిభాగం: ఎన్నికల ముందు ఎన్నో ప్రగాల్భాలు పలికారు టీఆర్‌ఎస్ నాయకులు. అధికారం చేపట్టి మూడేళ్లు అవుతున్నా ఇప్పటికీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. కేజీటు పీజీ ఉచిత విద్యనందిస్తామని చెప్పి దాన్ని నేటివరకు అమలు చేయలేదు. అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు ప్రకటిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇప్పుడు నిరుద్యోగుల గురించి ప్రస్థావన లేకపోవడం దారుణం. అవగాహన లేకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించి అవి కోర్టులో ఉండటం సిగ్గు చేటు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం అక్కడా సరైన వసతులు కల్పించలేదు. విద్యార్థులు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచే కస్తూర్బా విద్యాలయాల్లో ఇంటర్ విద్య ప్రవేశపెడతామని చెప్పి దాన్ని గాలికి వదిలేశారు. దీనివల్ల ఎంతో మంది మధ్య, పేద తరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. పాలకులు ఇప్పటికైనా స్పందించి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

సాగునీటి సాధనకు నేటి నుంచి ఉద్యమం

● పీఆర్‌ఎల్‌ఐని రెండుగా విభజించాలి ● కృష్ణాజలాల పంపకంలో పాలమూరుకే ప్రాధాన్యమివ్వాలి
● 19నుంచి 27వరకు ప్రచారోద్యమం ● 28న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు ● టీజేఏసీ, పీఏవీ నాయకులు

పాలమూరు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీటి సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా శనివారం 27వ తేదీ వరకు ప్రచారోద్యమాన్ని చేపడుతున్నట్లు టీజేఏసీ చైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ యం.రాఘవాచారీలు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకాన్ని రెండుగా విభజించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌ఎల్‌ఐ ఫేజ్-1 జూరాల ప్రాజెక్టు నుంచి సాధించుకున్న ఉత్తర్వులను అమలు చేయా లన్నారు. ఫేజ్-2గా శ్రీశైలం నుంచి చేపట్టిన పథకా న్ని కల్వకుర్తి పథకంలో భాగం చేయాలని కోరారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి చేపట్టిన 'డిండి' పథకాన్ని వెంటనే చేపట్టాలన్నారు. కల్వకుర్తి, భీమ,నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఆర్డీఎస్ ద్వారా తెలంగాణ సరిహద్దు వద్ద 15.9 టీఎంసీల నీరు సాధించాలని..అమ్రాబాద్ ఎత్తిపో తల, గట్టు హైలెవల్ కాలువ నిర్మాణం చేపట్టాల న్నారు. నిర్వాసితులకు భూమి, ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తెలంగాణకు కేటాయిం పున్న కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా ఇవ్వాలని" డిమాండ్‌తో ఉమ్మడి జిల్లావ్యాపితంగా ప్రచారోద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తొమ్మిది రోజులపాటు ప్రచారోద్య మం అనంరతం 28వ తేదీన నిరయోజవర్గం కేంద్రా ల్లో ధర్నాలు చేపడతామన్నారు. ఏప్రిల్-2016న ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ముఖ్యమంత్రిని కలిసి పీఆర్‌ఎల్‌ఐ నుంచి డిండి నీళ్లు తరలిస్తే పాలమూరుకు అన్యాయం అవుతుందని లేఖరాసిన వారే నేడు టీజేఏసీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఎక్కడికైన వచ్చి చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్థలం, తేదీని అధికారపార్టి ప్రజాప్రతినిధులు చెబితే వస్తామన్నారు. ముఖ్యమంత్రికి మీరు రాసిన లేఖకు కట్టుబడి ఉంటారా....? లేక బహిరంగ చర్చకు వస్తారో తేల్చుకోవాలన్నారు. సమావేశంలో బి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీజేఏసీ చైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి

విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై త్రిసభ్య కమిటీ విచారణ

● కలెక్టర్ ఆదేశాల మేరకు శేరిపల్లిలో పర్యటన

శ్రీరంగాపురం: శేరిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నం సంఘటనపై శుక్రవారం త్రిసభ్య కమిటీ అధికారులు గ్రామం.. పాఠశాలలో విచారణ చేపట్టారు. కలెక్టర్ శ్వేతామహంతి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రయ్య, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు పాఠశాలలో, గ్రామ ప్రజలతో విచారణ చేశారు. పాఠశాలలో తరగతి గదిలోని తోటి విద్యార్థులతో జిల్లా అధికారులు విద్యార్థులతో మమేకమై అన్ని విషయాలను ఆరా తీశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులును అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు గ్రామంలో విద్యార్థి ఇంటి వద్ద సమీప విద్యార్థులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. 2 గంటల పాటు విచారణ చేశారు. కార్యక్రమం జరిగింది. ఆత్మహత్యాయత్నం చేసుకున్న విద్యార్థి ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. విచారణ నివేదికనుకలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. కాగా విద్యార్థి సంఘాల నాయకులైన రమేష్, అమర్‌రాజ్ పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య సంఘటన వాస్తవం, పరిస్థితులపై విచారణ చేయాలని జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరంగాపురం, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, శ్రీరంగాపూర్, పాన్‌గల్ మండల విద్యార్థి శాఖ అధికారులు జయరాములు, లక్ష్మణ్‌నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, వీఆర్‌వో భాస్కర్ గ్రామ కార్యదర్శి రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

చింతలు తీర్చే ఆంజనేయస్వామి

● శతాబ్దల చరిత్ర గల ఆంజనేయ స్వామి
● ప్రతి నిత్యం స్వామికి నిత్యపూజలు

వనపర్తి విద్యావిభాగం: పట్టణంలో వెలసిన చింతల ఆంజనేయ స్వామి భక్తుల కష్టాలు, చింతలు తీర్చే స్వామి అని స్థానికులు నమ్ముతున్నారు. ఈ స్వామి ఈ ప్రాంతంలో సుమారు 500 సంవత్సరాల కిందట చింత చెట్టు తొర్రలో వెలిశాడని అప్పటినుంచి స్వామి చింతల ఆంజనేయస్వామి అని భక్తులు కొలుస్తున్నారు. స్వామి వద్దకు వచ్చి తమ కోరికలు తీర్చాలని కోరితే వెంటనే కష్టాలను తీర్చుతాడని నమ్మకం. వందల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. ఆలయ బాధ్యతలు వనపర్తి సంస్థాన ప్రభువులు తీసుకొని ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఆలయంలో స్వామి విగ్రహంతో పాటు నవగ్రహ విగ్రహాలు ఉన్నాయి. మందెళ్ల క్రితం స్వామికి సేవలు చేసిన మొదటి పూజారి లక్ష్మణ్‌సింగ్ సమాధిని ఆలయ ప్రాంగణంలో నిర్మించారు.



ఆలయ ద్వారం, (ఇన్‌సెట్లో) ఆంజనేయస్వామి

నిత్య పూజలు..

ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తారు. అంతేకాకుండా స్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించడం ఆనవాయితీగా స్థానిక ప్రజలు కొనసాగిస్తున్నారు. చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్యం స్వామికి ఆకుపూజలు, సింధూర పూజలతో ధూప, దీప నైవేద్యం సమర్పిస్తుంటారు. భక్తులు ప్రతి శనివారం, సోమవారం, మంగళవారాల్లో అంజన్న దర్శనం కోసం భారీగా తరలివస్తారు. ఆంజనేయ స్వామి మాలదారులతో పాటు శివస్వాములు దీక్షా సమయంలో ఇక్కడ కాలం వెల్లదీస్తారు.

స్వైన్‌ఫ్లూ ముప్పు..!

- అమరచింత మండలంలో అధిక ప్రభావం
- ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే వ్యాధి నివారణ
- జ్వరం ఎక్కువగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాల్సిందే..
- అంటువ్యాధి కావడంతో ఎక్కువగా విస్తరణ
- ఓపెన్ డ్రైనేజీతో అంతా అస్తవ్యస్తం

(ఆంధ్రజ్యోతి, వనపర్తి): జిల్లాలో స్వైన్‌ఫ్లూ ముప్పు మళ్లీ ముంచుకొస్తోంది. ఈ ఏడాదిలో రాష్ట్రంలో ఇప్పటికే 1520 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదవ్వగా... జిల్లాపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంది. వారం రోజుల్లోనే జిల్లాలోని అమరచింత మండలంలో రెండు కేసులు నమోదు కాగా, వనపర్తికి చెందిన ఓ వ్యక్తికి స్వైన్‌ఫ్లూ వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. అయితే స్వైన్‌ఫ్లూ ఉందని అనుమానం ఉంటే గ్రామీణ, మండలాల్లోని వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల అమరచింత మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులకు ఈ వ్యాధి సోకగా అందులో శాలిని అనే చిన్నారి మృతి చెందగా, ఆ చిన్నారి అక్క శాన్వి(6) గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అలాగే వనపర్తికి చెందిన మరో 67 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి అక్కడే చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. వీరేకాక ఇతర ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కూడా అధిక సంఖ్యలోనే ఉంటారని సమాచారం.

వనపర్తి జిల్లా నుంచి వైద్యసేవల నిమిత్తం కర్నూలుకు ఎక్కువగా వెళ్తారు. అక్కడ కూడా ఇలాంటి కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ వాతావరణం ఏర్పడటానికి ఓపెన్‌డ్రైనేజీ, పందుల స్వైరవిహారం కారణంగా తెలుస్తోంది.

జిల్లాలో 14 మండలాలుండగా, ఎక్కడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేదు. ఫలితంగా వీధుల నిండా పందులు స్వైరవిహారం చేస్తుంటాయి. స్వైన్‌ఫ్లూ వైరస్‌ను ఇన్‌ఫ్లూఎన్‌జియా అని కూడా అంటారు. ఇది పందుల్లో ఎక్కువగా ఉంటుంది. పందుల నుంచి నేరుగా మనుషులకు సోకే అవకాశాలు తక్కువే అయినప్పటికీ.. అవి మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కలుషితం చేయడం వల్ల కూడా వ్యాధి వ్యాప్తిచెందే అవకాశాలుంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

జిల్లాలో వనపర్తితోపాటు కొత్తకోట, ఆత్మకూరు, పెబ్బేరు జనసాంద్రత ఎక్కువగా ఉన్న పట్టణాలు. ఇక్కడ రోడ్లు, డ్రైనేజీలు అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని ప్రస్ఫుటంగా తెలియజేస్తున్నాయి. ఇన్నేళ్లు గడిచినా ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ ఉండటం, ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయకపోవడంతో చిన్నపాటి వర్షాలకే ఆ నీరు రోడ్లపైకి చేరడం వల్ల పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. కొన్ని కాలనీల్లో మనుషుల కంటే పందుల సంఖ్య ఎక్కువగా ఉందంటే అతిశయోక్తి కాదేమో.. స్వైన్‌ఫ్లూ ఎక్కువగా సీజనల్‌గా వ్యాప్తి చెందుతుంది. ఓ ప్రాంతంలో ఒకరికి సోకినా, సోకిన వ్యక్తి సరైన జాగ్రత్తలు తీసుకోకపోయినా వ్యాధి ఇతరులకు సోకే అవకాశం ఉంది. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉన్న వారిపై ఈ వైరస్ ఎక్కువగా ప్రభావం చూపలేకపోయినా ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉన్న వయసుల వారిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రసాయనిక ఆహారం తీసుకుంటుండటం వల్ల వివిధ రకాల రుగ్మతలు వస్తున్నాయి. దీంతోపాటు రక్తహీనత పెరిగి, రోగనిరోధక శక్తి తగ్గిపోతోంది. ఫలితంగా రోగాలు వ్యాప్తిచెందడంతోపాటు వారికి పుట్టబోయే పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటుంది. అలాగే దేశం, రాష్ట్రంలో పౌష్టికాహార లోపంతో చాలా మంది పిల్లలు బాధపడుతున్నారు. సరైన ప్రొటీన్లు, విటమిన్లు ఆహారం ఎక్కువగా తీసుకోకపోవడమే అన్ని అనార్థాలకు కారణమవుతుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.

పరిశుభ్రత పాటిస్తేనే మంచిది...:

ఓవైపు దేశంలో, రాష్ట్రంలో స్వచ్ఛభారత్ పేరిట ఉద్యమం నడుస్తుంటే వనపర్తిలో మాత్రం స్వచ్ఛత పూర్తిగా కరువైంది. ఉన్నతాధికారులు ఉత్తి సమీక్షలకే పరిమితం కావడంతో పరిశుభ్రత మచ్చుకైనా కనిపించడం లేదు. డ్రైనేజీలు, రోడ్లు, డంపింగ్‌యార్డులు అన్నీ అపరిశుభ్రంగానే దర్శనమిస్తున్నాయి. కలెక్టరేట్ పక్కనే ఊరికి నడబొడ్డున ఉన్న ఖాళీస్థలం మొత్తం చెత్తతో కంపుకొడుతున్నా పట్టించుకోవడం లేదు. చాలామంది అది కోర్టు పరిధిలో ఉన్నందున తాము ఏమీ చేయలేమని చెబుతున్నా చెత్త తొలగించడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో తెలియడం లేదు. జిల్లా కలెక్టర్‌తో సహా అధికారగణమంతా అక్కడే కొలువుదీరినా పట్టించుకోకపోవడం దారుణం. అలాగే రాత్రి దుకాణాలు మూసే సమయానికి వ్యాపారులంతా చెత్తనంతా రోడ్లపైనే వదులుతున్నారు. దీంతో ఆప్రాంతంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. స్వచ్ఛత పేరుతో పతాక శీర్షికలతో వార్తల్లోకి ఎక్కుతున్న అధికారులు మచ్చుకైనా స్వచ్ఛత గురించి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే మిగతా పట్టణాల్లో కూడా ఎక్కడా పరిశుభ్రమైన వాతావరణమే కానరావడం లేదు. స్వైన్‌ఫ్లూ ఎక్కువగా వర్షాకాలంలోనే వ్యాపిస్తుండటం.. ఈ సీజన్‌లోనే మురుగునీరు, పందుల స్వైరవిహారం ఎక్కువగా ఉండటం వల్ల వ్యాధి వ్యాప్తి తీవ్రంగా ఉంటోంది.

స్వైన్‌ఫ్లూ ఇలా సోకుతుంది...:

ఈ వైరస్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో తిరిగినప్పుడు అంటువ్యాధిలాగా ఇది సోకుతుంది. అయితే రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉన్నవారికి సోకినా పెద్దగా ప్రభావం చూపదు. గాలిలో తేమ ద్వారా సోకుతుంది. స్వైన్‌ఫ్లూ ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు కానీ, తుమ్మినప్పుడు, ముక్కుచీదినప్పుడు వైరస్ గాల్లో కలిసి తేమ ద్వారా ఇంకొకరికి సోకుతుంది. అలాగే చర్మం నుంచి చర్మానికి కూడా సోకే అవకాశాలున్నాయి. ఎక్కువగా చెమట పట్టిన సందర్భాల్లో చేతు లు కలపడం ద్వారా, కౌగిలించుకోవడం ద్వారా వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పానీయాలను పంచుకుని తాగడం వల్ల కూడా వైరస్ సోకుతుంది. బ్లాంకెట్స్ ద్వారా కూడా వ్యాప్తి ఉండవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. వ్యాధి 19 నుంచి 40 సంవత్సరాలోపు వారికి అత్యల్పంగా సోకే అవకాశాలు ఉండగా మిగతా అన్ని వయసుల వారికి ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ఈ వయసులో ఉన్న వారికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండటమే కారణం.. ఉదాహరణకు అమరచింత మం డలానికి చెందిన స్వాతికి టెట్ కోసం హైదరాబాద్‌కు వెళ్లినప్పుడు స్వైన్‌ఫ్లూ వైరస్ సోకింది. ఆమెకు రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండటంతో వైరస్ ఎక్కువగా ప్రభావం చూపలేదు. అయితే అది తన ఇద్దరు పిల్లలకు సోకింది. చిన్నపాప శాలిని (4) ఇప్పటికే మృతి చెందగా, పెద్దపాప శాన్వి చికిత్స పొందుతోంది.

స్వైన్‌ఫ్లూ సోకినవారు, సోకనివారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...:

- ఒకవేళ స్వైన్‌ఫ్లూ(హెచ్1ఎన్1) వైరస్ సోకినట్లు అనుమానమొస్తే అది ఇతరులకు సోకకుండా బయట తిరగకండి. తక్కువలో తక్కువ ఇతరులకు దూరంగా ఉండటానికి ప్రయత్నించండి.
- చేతులు పై నుంచి కింది వరకు తరచూ సబ్బుతో కడుక్కోవాలి. సబ్బు లేకపోతే ఆల్కాహాల్ కలిగిన సానిటైజర్ వాటర్‌తో కడుక్కోవాలి.
- దగ్గు, జలుబు వల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. కాబట్టి నోటిని, ముక్కును మాస్క్‌తో ఎల్లప్పుడు కవర్ చేసుకుని ఉండాలి. ముక్కును, నోరును తుడుచుకోవడానికి చేతులను కాకుండా టిష్యు పేపర్‌ను ఉపయోగించాలి.
- ఎక్కువగా జనసమూహాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ అలా చేయకపోతే అది ఇతరులకు సోకడంతో పాటు వైరస్ సోకిన వారికి ఎక్కువ ప్రమాదం చేకూర్చే అవకాశం ఉంటుంది.
- మీ కుటుంబంలో ఎవరికైనా కుటుంబసభ్యుడికి స్వైన్‌ఫ్లూ ఉన్నట్లయితే ఒక వ్యక్తి మాత్రమే ఎల్లప్పుడు అతడికి సేవలు చేసేలా చూడాలి. ఆస్తమా ఉన్నవారిని, చిన్నపిల్లలను, గర్భిణులను వారికి దూరంగా ఉంచాలి.

భూ సర్వేకు రైతులు సహకరించాలి

- జాయింట్ కలెక్టర్ నిరంజన్

ఆత్మకూర్: ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న భూ సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిరంజన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పడంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ సర్వేలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప, గడపకు భూ సర్వే నినాదంతో తమ రెవెన్యూ అధికారులు రైతుల వద్దకు వెళ్తున్నారని ఆయన అన్నారు. కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వేను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామాలల్లో ఉన్న భూమి, రైతుల వివరాలు, విరాసత్ చేయడం, నూతనంగా ఈ పాస్ పుస్తకాలు మంజూరు తదితర వాటిని జారీ చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారి పేరు మీద అలాగే భూమి కొనసాగున్వికుండా వారి వారసత్వాల పేరు మీద మార్చడంతో పాటు ఎక్కడ అక్రమాలు జరగకుండా ప్రభుత్వ భూమిని కాపాడడం తదితర వాటిని ఈ సర్వే ద్వారా పరిశీలించనున్నట్లు తెలిపారు. జేసీతో పాటు తహసీల్దార్ మోమన్, సర్పంచు విజయమ్మ, తదితరులు ఉన్నారు.

సహాయ నిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన సరిత, రేణుకలు శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సరితకు 78వేలు, రేణుకకు 22 వేలు మంజూరు కాగా వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, నారాయణదాస్ కిట్టులు ఉన్నారు.

నిండా నీళ్లు.. మనకు కన్నీళ్లు

- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు ఫుల్
- జూరాలలో నీళ్లు నిల్
- నీటి విడుదలపైనే ఆశలు

(ఆంధ్రజ్యోతి,గద్వాల): మహారాష్ట్ర పశ్చిమకనుమల్లో జన్మించిన కృష్ణానది ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలో కలుస్తుంది. బ్రహ్మపుత్ర, కృష్ణ ఉపనదులతో పాటు సరస్వతీ, మలప్రభ, గటుప్రభ ఉపనదులతో కృష్ణానది పారుతుంది. మహారాష్ట్రలో వర్షాలు కురవడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండాయి. జూరాలకు మాత్రం చుక్కనీరు రాని వైనం నెలకొంది. కర్ణాటకలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా రెండు ప్రాజెక్టుల్లో నీళ్లు నిండడం వల్ల కర్ణాటక రైతాంగానికి ఊరట కలిగింది. కానీ ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి చుక్కనీరు రాకపోవడంతో జూరాలతో పాటు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఆల్మట్టి ప్రాజెక్టు ప్రాంతంలో వర్షాలు లేకపోయినా ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు చేరింది. అదనంగా వస్తున్న నీటితో నారాయణపూర్ ప్రాజెక్టు కూడా నిండింది. నారాయణపూర్ ప్రాజెక్టు 37 టీఎంసీలకు గాను ప్రస్తుతం 28 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణ ప్రభుత్వం 15టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పై నుంచి ఆశించిన స్థాయిలో వరదనీరు రాకపోవడం వల్లనే నీటిని ఇవ్వలేకపోతున్నామని కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు మంచినీటికి ఇబ్బంది పడడంతో పాటు జూరాల కింద సాగవుతున్నటువంటి పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు కురవడం కాని, నారాయణపూర్ నుంచి నీరు విడుదల అయితే తప్ప జూరాలకు భవిష్యత్తు లేదు. ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరున్నా విడుదల చేయడం లేదు. దీంతో జూరాల కింద ఉన్న రైతాంగం సాగునీటి కోసం కన్నీటితో ఎదురు చూడాల్సిన పరిస్థితులు చోటు చేసుకున్నాయి.



మూసి ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు గేట్లు

కేఎల్ఐ ప్రధాన కాల్వ

నిర్మాణానికి మార్గం సుగమం

- ఏళ్ల కాలంగా ఉన్న జఠిల సమస్యకు దక్కిన పరిష్కారం
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాల్వ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కల్వకుర్తి సమీపంలోని రైతులు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శేకర్‌రెడ్డి, పాండుయాదవ్, తిరుపతయ్యయాదవ్ సోదరుల పొలం వద్ద కాల్వ నిర్మాణ పనులు భూ సమస్య వల్ల నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ఆ రైతులతో కాల్వ నిర్మాణ ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నిర్ణిత కాలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, రైతులు సైతం సహకరించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి కోరారు. అందుకు ఆ రైతులు సమ్మతించడంతో ఏళ్ల కాలంగా జఠిలంగా ఉన్న భూ సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రధాన కాల్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్సీ తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సెప్టెంబర్ చివరి నాటికి కల్వకుర్తికి సాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆవంచ వద్ద దుందుభీ నదీపై వంతెన నిర్మాణం పూర్తి కావడంతో మిగతా ప్రధాన కాల్వ నిర్మాణ పనుల్లో ఉన్న సమస్య పరిష్కారమైందన్నారు. కేఎల్ఐ పనులను రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డితో పాటు తాను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఎవరు అడ్డుపడ్డ కేఎల్ఐని పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా నదికి వరద జలాలు రాగానే సెప్టెంబర్‌లో కల్వకుర్తికి సాగునీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అసత్యపు ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఎమ్మెల్సీ వెంట టీఆర్‌ఎస్‌ఫ్లోర్ లీడర్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, చింతల రమణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు బన్నె శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నెట్ బాల్, త్రోబాల్ పోటీలకు ఎంపిక

నాగర్‌కర్నూల్ అర్బన్: ఉమ్మడి జిల్లాలో నిర్వహించబోయే ఆటల పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న బాల, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారులు తమ ధ్రువీకరణ పత్రాలతో, బోనఫైడ్ తప్పనిసరిగా తీసుకొని మహబూబ్‌నగర్‌లోని జిల్లా పరిషతX మైదానానికి చేరుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9440546974 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు

తాడూరు : మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించిన కేసులో వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష నాలుగవ అదనపు న్యాయమూర్తి రాధాదేవి విధించినట్లు నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం తాడూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శంకరయ్య భార్య బంగారమ్మ అదే గ్రామానికి చెందిన అర్జునయ్య ఇద్దరు కలిసి 2013లో శంకరయ్యకు మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించడంతో ఆయన మృతి చెందాడు. ఈ కేసులో వాదోపవాదాల తదుపరి అర్జునయ్యకు కారాగార శిక్షతో పాటు 2వేల జరిమానా న్యాయమూర్తి విధించినట్లు సీఐ తెలిపారు.

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని తొలగించాలి

- కొల్లాపూర్‌లో ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కొల్లాపూర్: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చేసీన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిని వెంటనే విధుల నుంచి తొలగించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేరు వేరుగా సప్తగిరి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్‌లో రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. గురువారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో బారులో బాస్ అనే కథనంపై స్పందిస్తు ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యాక్షుడు కిరణ్ కుమార్, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ మెంట శివకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల గురుకుల పాఠశాలలకు ముఖ్య అధికారిగా ఉన్న సప్తగిరి గుడ్లు, చికెX సరఫరా చేసే కాంట్రాక్టుల వద్ద కాసులకు కకుర్తిపడి విందులు చేసుకొని విద్యార్థుల కడుపుకొట్టే విధంగా నాసీరకం ఆహార పదార్థాలను ప్రోత్సహించే విధంగా వ్యవరించినందుకు అతనిపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యేడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బారులో బాస్ అనే కథనాన్ని ప్రచురించి సప్తగిరి లీలలను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతిని విద్యార్థి సంఘాల నాయకులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నవీX , బార్గవ్, రమేష్, కిషోర్, రజనీకాంతX , లింగస్వామి, శివాజీ, రాంగోపాల్, రవి, హరికృష్ణ పాల్గొన్నారు.



ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఏడుగురు బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

- రూ. లక్ష రీకవరీ
- మరో 15 ఏజెంట్లు, 80 మందిని గుర్తించాం
- డీఎస్పీ బాలకోటి

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం ఏడుగురు బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసి వారి నుంచి ఆX లైX ద్వారా రూ.లక్ష రీకవరీ చేశామని డీఎస్పీ బాలకోటి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని వేణు అపార్టమెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న సమాచారంతో మొదట నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి సమాచారంతో మరో నలుగురు ఏజెంట్లను గతంలో అరెస్టు చేశామన్నారు. తాజాగా శుక్రవారం గద్వాల పట్టణంలో ఏడుగురు ఏజెంట్లయిన చింతరేవులజగ్గు అలియాస్ జగదీశX , సూరి అలియాస్ సురేష్, కూరగాయల నర్సింహా, పూడూరు శేఖర్, తెలుగు పెద్దనర్సింహా, అయిజ కృష్ణ, నాగరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన నిందితులైన అయిజకు చెందిన రాఘవచారి తరువాత గద్వాలలో ముఖ్య ఏజెంటు జగదీష్, పూడూరు శేఖర్ అన్నారు. వీరి ద్వారా మరో 15 మంది ఏజెంట్లు, 80 మంది ఆడేవారిని గుర్తించామని వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇక్కడి నుండే నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ఆడతారన్నారు. మొదట గెలిచిన వారికి రూ.4, 5లక్షల వరకు అయితే జగదీష్ ఇస్తాడని, అంతకు మించి రూ.10, 15లక్షలు అయితే అయిజ రాఘవాచారి ఇస్తాడని, అంతకు మించి డబ్బులు గెలిస్తే నెల్లూరుకు చెందిన అశోక్ వర్మ ఇస్తాడని, అంతకు మించి గెలిచిన వారికి శ్రీలంకకు చెందిన వారు పంపుతారన్నారు. గద్వాలలో ఈ క్రికెట్ బెట్టింగుల వల్ల ఎంతో యువత సర్వం కోల్పోయి ఆత్మహత్య పాలవడం జరిగిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల జిల్లాలో బెట్టింగులు లేకుండా చూడడమే తమ బాధ్యత అని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, తదితరులుఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

సదుపాయాలు కల్పిస్తాం

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు

శ్రీరంగాపురం: నూతనంగా ఏర్పడిన శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్వరలో నే సదుపాయాలు కల్పించి డాక్టర్, సిబ్బంది, వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీని వాసులు తెలిపారు. శుక్రవారం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలకు విచారణకు వచ్చిన సందర్భంగా శ్రీరంగాపురం ఆసు పత్రి గురించి సదుపాయాలు డాక్టర్ పోస్టు ఖాళీ దృష్టికి తేవడంతో డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని, బడ్జెట్ వచ్చిన వెంటనే ఆసుపత్రుల వసతులు కల్పిస్తామన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

సమయానికి బస్సులు నడిపించాలని వినతి

వీపనగండ్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయానికి బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని కళాశాల విద్యార్థులు కలెక్టర్‌తో ఆవేదన వ్యక్తం చేశారు. గోవర్ధనగిరి, గోపల్‌దిన్నె, సంపత్రావ్‌పల్లి, కల్వరాల గ్రామాలకు సమయానుకూలంగా బస్సులు లేక సాయంత్రం వెళ్లేటప్పుడు ఖాళీ నడకన వెళ్లాల్సి వస్తోందని సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

వీపనగండ్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ శ్వేతామహంతికి వినతిపత్రం అందించారు. పట్టణ ప్రాంతాలకు డిగ్రీ చదువులకు వెళ్లలేక కొందరు ప్రైవేటు కళాశాలలో ఫీజులు చెల్లించలేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది, మండల కార్యదర్శి రామకృష్ణలు తెలిపారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు డిగ్రీ చదివే అవకాశం ఉంటుందని తెలిపారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

పెబ్బేరు: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కొత్తకోట సీఐ సోమన్‌రాయణసింగ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారు తమ పండుగలను శాంతి సామరస్యంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది పెట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్, నవ రాత్రులసందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద, ప్రతి రోజు బాధ్యతగా ఒకరు విధులు నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది అనుమతి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ శంకర్,ఎస్సై రమేష్, నాయకులు బుచ్చారెడ్డి, గోవింద్‌నాయుడు, కోదండరాంరెడ్డి, వేమారెడ్డి, విశ్వరూపం, సహదేవుడు, సత్యంసాగర్, హరిశంకర్‌నాయుడు, జగన్నాథం, సిరాజ్, అప్సర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన సర్పంచు

పెబ్బేరు: పెబ్బేరు గ్రామ మహబూబ్‌పాల్ సముద్రం చెరువు పనులను శుక్రవారం గ్రామ సర్పంచు అక్కి సుశీల పరిశీలించారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా మహబూబ్‌పాల్ సముద్రం చెరువు మరమ్మతులకు కోటి 49 లక్షలు మంజూరి కావడంతో పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమా కాలువ, జూరాల కాలువ పంపింగ్ ద్వారా చెరువును నింపాలని, వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీరు, పశువులకు నీటిని నిల్వ ఉంచే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఆమెతో పాటు వార్డు సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రారెడ్డి, చిన్న ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

వనపర్తి అర్బన్: ఈ నెల 22 నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగనంలో జిల్లా స్థాయి అండర్ -14, 17 బాలబాలికల స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు క్రీడల కార్యనిర్వాహకులు కార్యదర్శి సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 22వ చెస్, 24వ టెన్నికాయిట్, క్యారమ్స్, 26వ క్రికెట్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ ఎంపికలకు వచ్చే క్రీడాకారులు క్రికెట్ యూనిఫాంలు, కిట్ తీసుకొని రాగలరని సూచించారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు తప్పకుండా బోనాఫైడ్ తీసుకురావాలన్నారు. సమాచారం కోసం స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సుధీర్‌కుమార్‌రెడ్డిని సంప్రదించాలని సూచించారు.

లక్ష్యం చేరని మరుగుదొడ్ల నిర్మాణం

చిన్నంబావి: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం చేరడంలేదు. మండలంలోని 30 వేల జనాభాకు 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో సుమారు 7 గ్రామ పంచాయతీలలో బండ ఉండటం వలన గత కొన్ని సంవత్సరాలుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికై ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. అనేక స్కీంలతో ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వం ద్వారా నిర్మాణం అయ్యే గృహాలకు, ఇందిరమ్మ పథకం, ఆర్‌డబ్ల్యుఎస్ స్కీంలోను, ఉపాధిహామీ పథకంలో, ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో కూడా మరుగు దొడ్ల నిర్మాణం తక్కువగానే ఉంది. నేడు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం వంద శాతం చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించారు. అయితే పలు గ్రామాలలో వివిధ స్కీంలలో నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు ఇంకా చేతికి అందక పోవడంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. నూతనంగా ఏర్పడిన చిన్నంబావి మండలంలో పెద్దదగడ, చిన్నమారూరు, పెద్దమారూరు, వెలటూరు, కొప్పునూరు, లక్ష్మిపల్లి, బెక్కెం గ్రామాలలో భూమిలో అత్యధికంగా బండరాయి ఆవరించి ఉంది. దీంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు గుంతలు తీయడం వీలు కాకపోవడంతో లక్ష్యం పూర్తి కావడం లేదని తెలుస్తోంది. గ్రామంలో పెద్ద ఎత్తున బండ ఉన్న పెద్దదగడ గ్రామంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధతో బ్లాస్టింగ్ చేసి వందశాతం ఓడీఎఫ్ సాధించారు. అయితే బండ ఉన్న మిగిలిన గ్రామాలలో కూడా ఇదే విధంగా చేస్తే లక్ష్యం చేరుకునే అవకాశం ఉంది. బండ ఉన్న ఏడు గ్రామాలలో 3వేల 845 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా 1722 పూర్తి అయ్యాయి. 131 నిర్మాణదశలో ఉండగా 1992 మరుగుదొడ్ల పనులు మొదలు కావలసి ఉంది.



చిన్నమారూరు గ్రామంలో గుంతలో బండలు తేలిన దృశ్యం

బండ ఉండడం వల్ల

మాగ్రామంలో భూమి నిండా బండరాయి ఉండడం వల్ల మరుగుదొడ్ల నిర్మాణాలకు గుంతలు తీసుకోలేకపోతున్నాం. కనుక ప్రభుత్వం ప్రత్యేకంగా బండ ఉన్న గ్రామాలలో గుంతలు తీయడానికి యంత్రాలు పంపిస్తే బాగుంటుంది.

● మద్దిలేటి, చిన్నమారూరు

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

పెబ్బేరు: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి ఘనంగా నిర్వహించారు. సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ మాలపల్లి రామన్‌గౌడ్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన బహుజన వీరుడు, రాజరికం ఎవరి అబ్బ సొత్తు కాదని నిరూపించిన తొలి తెలంగాణ బహుజన మహరాజు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి, పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు అక్కి సుశీల శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, బస్వరాజుగౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, రాజుగౌడ్,బాస్కర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

శ్రీరంగాపురం: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం 367 జయంతి నిర్వహించారు. సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గీతా, గౌడ జేఏసీ చైర్మన్ ఎస్.రామన్‌గౌడ్, జిల్లా కోశాధికారి ఎన్‌ఆర్‌జీ సూగూరు సర్పంచు రాజశేఖర్‌గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మండల నాయకులు దమోదర్‌గౌడ్, బస్వరాజ్‌గౌడ్, సర్వయ్యగౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, రాముగౌడ్, మధుగౌడ్, భాస్కర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నిగ్గు తేల్చేందుకే భూ సర్వే

● జాయింట్ కలెక్టర్ నిరంజన్

అమరచింత: ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సర్వే చేపట్టినట్లు జేసీ నిరంజన్ అన్నారు. శుక్రవారం మండలంలోని నందిమళ్ల క్రాస్ రోడ్డు గ్రామాలలో చేస్తున్న భూసర్వే కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. ఒకే మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసుకోని అన్ని రకాల భూముల వివరాలు సేకరిస్తున్నాం. ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయా కబ్జాకు గురయ్యాయాని, పట్టా ఉన్న రైతుల భూములు కబ్జాలో ఉన్నాయా లేదా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. భూ వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో పొందు పరుస్తున్నాం. ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతుల నుంచి పూర్తి వివరాలు సేకరించి పొందుపరుస్తున్నాం. అన్ని గ్రామాలలో భూ సర్వే చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తాద్రి, వీఆర్‌వో పాంచజన్యం, వీఆర్‌ఏలు ఉన్నారు.



రైతులు వివరాలు సేకరిస్తున్న జేసీ

నేడు, రేపు రామన్‌పాడు నీటి సరఫరా బందు

వనపర్తి అర్బన్: పట్టణంలో రెండు రోజుల పాటు రామన్‌పాడు నీటి సరఫరా బందు ఉంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరబుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రామన్‌పాడు వాటర్ సప్లయి ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్ యొక్క పంపింగ్ స్టేషన్, ఎర్రగట్టు, కానాయపల్లి పంపింగ్ స్టేషన్స్ వద్ద పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు రిపేరు చేయుట వలన బందు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు శనివారం, ఆదివారం ప్రత్యమ్నాయ నీటి వసతి ఏర్పాటు చేసుకోవాలని, సోమవారం నుంచి సరఫరా చేస్తామని చెప్పారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర : జయ జానకి నాయక

పెబ్బేరులో కూరగాయల ధరలు



కిలోకు.. రూ.లలో..

టమాట	50	పచ్చిమిర్చి	40
కాకరకాయ	20	ఉల్లిగడ్డ	15
ఆలుగడ్డ	20	బెండకాయ	20
క్యారెట్	30	క్యాబేజీ	20
బీట్‌రూట్	30	దొండకాయ	20
చెవులకాయ	20	బీరకాయ	20
వంకాయ	20	బీన్స్	30

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884

ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

● ప్రభావతమ్మ, సర్పంచు, పెద్దదగడ



చిన్నంబావి: పెద్దదగడ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచు ప్రభావతమ్మ ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

గ్రామంలో రోడ్లు, మరుగు దొడ్ల పరిస్థితి ఎలా ఉంది..?

గ్రామంలో ఇప్పటికి రూ.53 లక్షలతో దాదాపు అన్ని వీధులలో సీసీ రోడ్లను నిర్మించాం. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు సైతం 99 శాతం పూర్తి చేశాం.

తాగునీటి సరఫరా ఎలా ఉంది..?

ప్రస్తుతం గ్రామంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదు. నాలుగు బోర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. త్వరలో శుద్ధ జలం అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. హరితహారంలో భాగంగా గ్రామంలో 12 వేల 500 మొక్కలను నాటడం జరిగింది.

విద్యుత్ సరఫరా విధానం ఎలా ఉంది..?

పెద్దదగడ గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదు 24 గంటల కరెంటు సరఫరా అవుతోంది. ప్రతి కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేశాం. అలాగే 30 సెలార్ లైట్లు కూడా అమర్చడం జరిగింది. పారిశుధ్య పనులు సైతం చక్కగా నిర్వహిస్తున్నాం. డంపింగ్ యార్డు పనులు పూర్తవుతున్నాయి.

తెలంగాణ విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలి

● బీజేపీ మండల నాయకులు

పెద్దమందడి: తెలంగాణ విమోచనదినాన్ని (సెప్టెంబర్ 17వ తేదీని) అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై శుక్రవారం వారు డిప్యూటీ తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు సెప్టెంబర్ 17న విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహిస్తుంటే స్వరాష్ట్రంలో మాత్రం అంతకు భిన్నంగా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నయ్య, రమేష్, గోవర్దన్, గణేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

కార్మిక చట్టాన్ని పగడ్బందీగా అమలుచేయాలి

● సీఐటీయూ జిల్లా నాయకుడు బొబ్బిలినిక్సన్

మదనాపురం: కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని సీఐటీయు జిల్లా నాయకుడు బొబ్బిలినిక్సన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన కార్మికులకు కల్పించిన బీమా సౌకర్యాన్ని హమాలీలకు కూడా కల్పించాలని కోరారు. అలాగే గుర్తింపు కార్డులు, రూ.మూడు వేల పింఛన్ సౌకర్యం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బీకే. మన్నెం, మాసన్న, ప్రభాకర్, గోపాల్, రామస్వామి, గట్టన్న, ఆంజనేయులు, కొండన్న, బాలయ్య, సురేందర్, రాధాకృష్ణ, నాగన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ టీకాలు

మదనాపురం: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మిజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమం కొనసాగింది. రెండో రోజూ 15 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలకు తప్పకుండా వేయించాలని వైద్యులు తల్లిదండ్రులకు చెప్పారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య అధికారి రవీందర్‌గౌడ్, సూపర్‌వైజర్ ప్రమీళ, ఏఎన్ఎం చంద్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

ఎన్ఐవోఎస్ పరీక్ష వాల్‌పోస్టర్ విడుదల

పెద్దమందడి: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్ఐవోఎస్ ప్రశ్నపత్రానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ శ్రీశైలంయాదవ్ విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించనున్నట్లు వారు సూచించారు. పరీక్షకు సాక్షర భారత్ కేంద్రంలో చదువుకున్న అభ్యాసకులు, మధ్యలో చదువు మానేసిన వారికి పరీక్షలు ఉంటాయని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మల్లికార్జున్

కొత్తకోట: కొత్తకోట తహసీల్దార్‌గా మల్లికార్జున్ బదిలీ అయిన రాజేందర్‌గౌడు నుంచి శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. రాజేందర్‌గౌడు వనపర్తికి బదిలీ అయ్యాడు. అయన స్థానంలో సంగారెడ్డి సివిల్ సప్లయ్ శాఖలో అధికారిగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ బదిలీపై కొత్తకోటకు వచ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న రాజేందర్‌గౌడును పలువురు మండల నాయకులు వీడ్కోలు పలికారు. అనంతరం కొత్త తహసీల్దార్‌కు స్వాగతం పలికారు. మండలంలో పెద్ద సమస్యగా ఉన్న కానాయపల్లి పునరావాసంపై పట్టున్న అధికారి ఆకస్మికంగా బదిలీ కావడంపై కొందరు నాయకులు విస్మయం వ్యక్తం చేశారు.

ఆత్మకూర్ రోడ్డు వెడల్పు ఖాయం

ఆత్మకూర్: రెండు, మూడు నెలల్లో ఆత్మకూర్ రోడ్డు వెడల్పు చేయడం ఖాయమని మండల టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణపై ప్రతిపక్ష పార్టీల నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నారని చెప్పారు.

శివాలయాల్లో ఆరుద్ర నక్షత్ర పూజలు

కొత్తకోట: మండలములోని శివాలయాల్లో ఆరుద్ర నక్షత్ర పూజలను నిర్వహించారు. పట్టణంలోని భవాని శంకర, గౌరి శంకర, భక్త మార్కండేయ, కానాయపల్లి గ్రామ శివారులోని కోటిలింగేశ్వరస్వామి ఆలలయాల్లో శివలింగాలకు ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం, ఏకాదశిని పురస్కరించుకొని మహిళలు కుంకమార్చన చేశారు. కోటిలింగేశ్వరస్వామి, భక్తమార్కండేయ ఆలయాల్లో భక్తులకు నిర్వాహకులు మల్లికార్జున్, శేఖరయ్య అన్నదానం చేశారు.

తెలంగాణ తొలి బహుజన వీరుడు సర్దార్ పాపన్న

● ఘనంగా జయంతి వేడుకలు



కొత్తకోటలో పాపన్నకు నివాళి అర్పిస్తున్న నాయకులు

కొత్తకోట: మండల కేంద్రంలోని గౌడ సంఘం సభ్యులు శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కృష్ణయ్యగౌడు మాట్లాడుతూ మొఘల్ సమ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనుడు సర్వాయి పాపన్నగౌడు అన్నారు. కాకతీయ, భువనగిరి రాజ్యాలపై విజయ బావుటాలను ఎగురవేసిన అసమాన్యుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. నేటికి సజీవ సాక్ష్యలుగా ఉన్న తాటికొండ, ఖిలాషాపురం కోటలు ఆంగ్లేయ చరిత్రకారిడి కృషితో వెలుగులోకి వచ్చాయన్నారు. రాచరికపు దాష్టికాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన ఓ వీరుడి విజయగాధను వ్యవస్థ తొక్కి పెట్టిందన్నారు. సామాన్యుడు కావడంతోనే పాపన్న ప్రతిభను కాలగర్భంలో కలసి పోవడానికి రాజులు కారకులు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీసీ ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శేఖర్‌గౌడు, వెంకటన్నగౌడు, గౌడ సంఘం నాయకులు నరెందర్‌గౌడు, సంపత్‌గౌడు, తిరుపతయ్యగౌడు, మన్నెంగౌడు, చిన్న నాగన్న, పెద్ద నాగన్న, చక్రవర్తి గౌడు, పెద్దయ్యగౌడు, సాయన్నగౌడు, ఏ. శేఖర్‌గౌడ ఉన్నారు.



మదనాపురంలో..

మదనాపురంలో..

మండల కేంద్రంలో సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. రేణుక ఎల్లమ్మగౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన విప్లవవీరుడు పాపన్న అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాగేంద్రంగౌడ్, రామన్‌గౌడ్, కృష్ణయ్య, కృష్ణయ్యగౌడ్, సురేందర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, మురళీధర్‌గౌడ్, నర్సింహ్మాగౌడ్, బాబుగౌడ్, మహదేవన్ గౌడ్ పాల్గొన్నారు.

పది రూపాయల కాయిన్స్‌ను చెల్లుబాటు చేయాలని వినతి

అమరచింత: పది రూపాయల కాయిన్స్‌ను చెల్లుబాటు చేయాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్ దత్తాద్రికి వినతి పత్రం అందజేశారు. రిజర్వాయర్ బ్యాంక్ ఆమోదం పొందిన పది రూపాయలని కాయిన్స్‌ను అమరచింత మండల కేంద్రంలోని కిరాణం షాప్‌లు పెట్రోల్ బంకులు, మెడికల్ షాప్, హోటల్స్‌లో యజమానులు తీసుకోకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు అవగాహన కల్పించి చెల్లుబాటులోకి తేవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీజేపీ వనపర్తి జిల్లా కార్యదర్శి భూషణంగౌడ్, మహేందర్‌రెడ్డి, రమేష్, సత్యనారాయణ, మధులు తదితరులు ఉన్నారు.

సామాజిక సభను ముట్టడించిన కూలీలు

ఆత్మకూర్: ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం కొనసాగిన సామాజిక తనిఖీ సభను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలు, కూలీ డబ్బుల కోసం ముట్టడించారు. మండల స్థాయి సామాజిక తనిఖీ బహిరంగ సభలో వనపర్తి జిల్లా డీఆర్‌డీవో గణేష్ పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలతో కలిసి ర్యాలీగా వచ్చి సభను ముట్టడించారు. సభ లోపల సొచ్చుకువెళ్లి కూలీ డబ్బులు చెల్లించాలని నినాదాలు చేశారు. గత మే, జూన్, జూలై కలిపి మూడు నెలల డబ్బులను కూలీలకు ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సభలో ఘర్షణ వాతావరణం నెలకొంది. సభ వేదికపై ఉన్న జడ్పీటీసీ బాలకిష్టన్న సైతం కూలీలకు మద్దతుతెలిపారు. అక్కడ ఉన్న అధికారులు కూలీలకు నచ్చచెప్పి డీఆర్‌డీవో ద్వారా వారంరోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు తమ ఆందోళన విరమించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అక్రమాలకు తావులేదు

ఆత్మకూర్: జాతీయ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అక్రమాలకు తావు ఉండదని డీఆర్‌డీవో గణేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూర్‌లో జరిగే ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభలో పాల్గొన్నారు.

ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదినం

ఆత్మకూర్: మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆత్మకూర్‌లో టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు, పాలను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు అశ్వినికుమార్, బాలకిషన్‌రావు, పుట్నాల రమేష్, గడ్డమీద శ్రీను, శేఖర్, గొల్లరామకృష్ణ, వెంకటేష్, తిరుపతయ్య గౌడ్, చెన్నయ్య, సాబేర్, శ్రీను, గాలిపంపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న టీడీపీ నాయకులు

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్
హైటెక్: ఫిదా

మదనాపురం కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండలాధికారులు

తహసీల్దార్	- 9100904738
గిర్దావర్	- 9848464658
ప్రభుత్వ వైద్యశాధికారి	- 9703810854
పశువైద్యాధికారి	- 7702771305
ఎస్సై	- 9652075545
రైల్వే స్టేషన్	- 08545-224147
ఎంపీడీవో	- 8008901095
వ్యవసాయాధికారి	- 7288894323
సీఐ	- 9440795737
ఏఈ పంచాయతీరాజ్	- 9440786555
ఏఈ విద్యుత్	- 9440813499

ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

కొత్తకోట: మండల కేంద్రంలో పునర్నిర్మాణం చేస్తున్న అంబ భవానీ ఆలయానికి పట్టణానికి చెందిన టీఆర్ఎస్‌వీ నాయకుడు కటిక శ్రీనివాస్ పదిహేను వేల నగదును ఆలయ ప్రధాన పూజారి ఆనంద్ కుమార్‌కు శుక్రవారం అందజేశారు. కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం అవుతున్న ఆలయానికి భక్తులు తోచినకాడికి విరాళం ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ నిర్వాహకుడు పోగాకు రాఘవేందర్ ప్రసాద్ శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

అమరచింత: మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు మనోహర్‌రాజు మాట్లాడుతూ మూడు దఫాలుగా శాసన సభ్యులుగా ఎన్నికై టీడీపీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఏకైక వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రన్న, మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, కమలాకర్‌గౌడ్, టీ. రాజు,శ్రీను, బుచ్చారెడ్డి ఉన్నారు.

కబ్జాదారులపై చర్య తీసుకోండి

● సీపీఎం నాయకులు

అమరచింత: మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలోని గ్రామ కంఠం భూమిని కబ్జా చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్ దత్తాద్రికి వినతిపత్రం అందజేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్‌ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెరుపుదాడి

- నాటు వైద్యుడి ఇంట్లో సోదాలు
- రూ.60 వేల మందుల స్వాధీనం
- కేసు నమోదు



పచ్చకామెర్ల వైద్యుడి ఇంట్లో సోదాలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

గోపాల్‌పేట: నాటు వైద్యుడి ఇంటిపై డ్రగ్‌ఇన్‌స్పెక్టర్లు దాడిచేశారు. నకిలీ మందులు విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అందిన సమాచారం మేరకు శుక్రవారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో టి.శివకుమార్ అనే పచ్చ కామెర్ల వైద్యుడి ఇంటిపై గద్వాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్, వీఆర్‌వో లక్ష్మయ్యలతో కలిసి సోదాలు జరిపారు. రూ.60వేల నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఇటీవలే గద్వాల జిల్లాలో దాడులు నిర్వహించి 8మందిపై కేసులు చేసినట్లు చెప్పారు. గోపాల్‌పేట పచ్చ కామెర్ల వైద్యుడి ఇంట్లో 15రకాల మందులున్నాయని, 6రకాలు సేల్‌ప్యాక్, 9రకాల ఇతర మందులు న్నాయని వాటిని స్వాధీన పరుచుకొని అతడిపై 1940-18/సీ డ్రగ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఐ బాలకృష్ణ చెప్పారు.

కృష్ణా జలాల్లో పాలమూర్, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్‌ రెడ్డి



సమావేశానికి హాజరైన బీజేపీ శ్రేణులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి: కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దీన్ని తాము ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్‌ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ 6 జిల్లాల ముఖ్యనాయకులతో నిర్వహించిన కృష్ణాజలాల సాధన కార్యాచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన మహబూబ్‌నగర్‌కు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించిన 2టీఎంసీల నీటిని ఈరెండు జిల్లాలకే వినియోగిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం, ఇప్పుడు ఇందులో అర టీఎంసీ నీటిని డిండికి తీసుకెళ్లేందుకు అనుమతులిచ్చారని ఆరోపించారు. పాలమూరు నుంచి డిం డికి నీటిని తరలించవద్దని, దీన్ని నిరోధిస్తామని చెబుతూ సీఎంకు లేఖరాసిన జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇప్పుడెందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తిపడి పాలమూరు ప్రజలకు అన్యా యం చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ అన్యాయాన్ని సహించేదిలేదని, దీనిపై ప్రజల్లో అవగాహనపెంచి రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకత్వంలో ఉద్యమిస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని భూములకు ఉద్దేశించిన కేపీలక్ష్మిదేవిగూడెం రిజర్వాయర్‌ని ఎందుకు ప్రారంభించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో బోఫో ర్స్ కంటే 40రెట్ల కుంభకోణం జరిగిందని, దీన్ని శనివారం బట్టబయలు చేస్తానని ప్రకటించారు. బీజేపీ మహబూబ్‌నగర్ జల్లా అధ్యక్షురాలు జి.పద్మజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్‌నేత నాగూరావు నామాజీ, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లాల అధ్యక్షులు నాగం శశిధర్ రెడ్డి, అయ్యగారిప్రభాకర్‌రెడ్డి, ప్రహ్లాదరావు, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు శ్రీవర్ధన్‌ రెడ్డి, రజనీరెడ్డి, కొండన్న, నరసింహులు,రాములు, రతంగ్‌పాండురెడ్డి, బాలరాజు,సుదర్శన్‌ రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాలమేరకు నారాయణపేట మండలం కోటకొండకు చెందిన చంద్రశేఖర్ (36)అనే వ్యక్తి నాగర్‌కర్నూల్‌లో ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో మోటార్‌సెకిల్‌పై మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. మంగనూరు గ్రామ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లి వైపు వస్తు న్న క్రూజర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

- స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రిలో చికిత్స

గద్వాలక్రైం : కుమారుడికి విద్యాబుద్ధులు నేర్పమని తా ము కష్టపడి పనిచేస్తూ ప్రైవేట్ స్కూల్‌కు పంపిస్తే పీఈటీ విచక్షణారహితంగా దాడిచేసి ఆస్ప త్రి పాలు చేశాడంటూ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు రాజేశ్వరి, మహంతప్పల కథనం మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్ధపేటలోని ఇండోఇంగ్లీష్ పాఠశాలలో గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన భరత్‌ 9వ తరగతి చదువుచున్నాడు. శుక్రవారం తమ కుమరుడు కూర్చున్న బెంచీదగ్గర కొందరు విద్యార్థులు తోసులాడుకున్నారన్నారు. ఆ క్రమంలో వారు తోసుకుంటూ తమ కుమారిడి పుస్తకాలపై పడటంతో అవి చిరిగిపోయాయన్నారు. దీంతో తమ కుమారుడు వారిని కోపంతో తిట్టాడని తల్లిదండ్రులు తెలిపారు. దీంతో వారు వెళ్లి పీఈటీకి చెప్పడంతో అతడు కోపంతో వచ్చి తమ కుమారుడిని కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో స్పృహ కోల్పోయాడన్నారు. విషయం బయట పడితే తమ పాఠశాలకు ఇబ్బందులని గ్రహించి సిబ్బంది మూర్ఛ వచ్చిందని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి తమకు సమాచారం అందించి అక్కడి నుంచి జారుకున్నారని వారు తెలిపారు. పిల్లలపై ఇలా విచక్షణారహితంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్‌రెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా విద్యార్థిని మందలించామే కాని కొట్టలేదని తెలిపారు.

రైల్వే బోగి నిర్మాణ కర్మాగారం ప్రారంభం

కృష్ణ: తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోని సైదాపూర్ కడెచూర్ గ్రామాల మధ్యన నిర్మించిన రైల్వే బోగి కోచ్‌ కర్మాగారాన్ని కేంద్ర రైల్వే శాఖమంత్రి సురేష్‌ప్రభు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. స్థానికంగా ఉన్న శిలాఫలకాన్ని రాయిచూర్ ఎంపీ బీవీ నాయక్, ఎమ్మెల్సీలు అమర్‌నాథ్ పాటిల్, అమరేందర్ పాటిల్‌లు ప్రారంభించారు. రైల్వే కోచ్‌ కర్మాగారం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీవీనాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ మల్లికార్జున్‌ ఖర్గే మంజూరు చేసిన ఈ కర్మాగారాన్ని 147ఎకరాల విస్తీర్ణంలో రూ.80కోట్లతో కర్ణాటక ప్రభుత్వం నిర్మించగా నేడు ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కర్ణాటక, హైదరాబాద్ ప్రాంతాల్లోని కార్మికులకు ఈ రైల్వే కోచ్‌ కర్మాగారంలో ఉపాధిని కల్పిస్తామన్నారు. ఇక్కడ 470 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కర్మగారం ద్వారా భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగమిచ్చి ఆదుకోవాలని ఎంపీ నాయక్ రైల్వే ఉన్నత అధికారులను కోరారు. కార్యక్రమంలో రైల్వే కోచ్‌ అధికారులు విజయ్ ప్రతాప్‌సింగ్, తాలుకా, జిల్లా పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటినుండొక సర్దార్ సర్వాయి పాపన్న రావాలి

- జయంతి వేడుకలో ఆంజనేయులు గౌడ్

గద్వాల రూరల్: రాజుల పాలనను ఎదిరించి ఒక్కొక్క కోటను జయించి గోలుకొండను కొట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసులముగా ప్రతి ఇంటి నుంచి ఆయన స్ఫూర్తితో ఒకరు ముందుకొస్తే ఇక్కడి బంగ్లాలను బద్దలు కొట్టి ఆత్మగౌరవాన్ని కాపాడిన వారమవుదామని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామ సమీపంలోని సీఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీపాలు వెలిగించి పూలమాలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షతన వహించిన డాక్టర్ ఆంజనేయులుగౌడ్, ముఖ్య అతిథి కవి, గాయకుడు జయరాజ్‌లు మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ రాజ్యాధికారం చేపడితేనే పేదలకు సాయం చేయవచ్చని గ్రహించి రాజరిక వ్యవస్థను బొంద పెట్టడానికి 12మంది మిత్రులతో పోరాటం చేశారని వివరించారు. రాజ్య పరిపాలనలో మహిళలపై అత్యాచారాలు, కులవృత్తులపై పన్నులను సహించలేక చేసిన పోరాటంలో 12మంది నుంచి ప్రారంభమై12వేల మంది వరకు సైనికులు తయారై ఒక్కక్క కోటను జయిస్తూ వచ్చిన ఆయన కోల్కొండ కోటను జయించాడని వివరించారు. 8నెలలు కోల్కొండను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఎదిరించడానికి ఢిల్లీ నుండి పాద్‌షా 50వేల మంది సైనికులను పంపించి యుద్ధం చేయించాడని, ఆ యుద్ధంలో ఓడిపోకూడదని తనంతకు తానే కత్తితో గొంతుకోసుకొని మరణించిన గొప్ప యోధుడు పాపన్న అని వివరించారు. వారసులుగా ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం కోసం బంగ్లాను బద్దలు కొడుదాం

తెలంగాణ రాష్ట్రం అంతా నడిగడ్డ వైపు చూస్తున్నది. 52ఏళ్ల నుండి ఒకే కుటుంబ పాలనకు పట్టం కడుతున్న ప్రజలకు ఆత్మగౌరవం లేదా అని.. మనకు అభివృద్ధికాదు ఆత్మగౌరం ముఖ్యం. దానిని కాపాడుకోవడానికి కలిసి నడుద్దాం.. బంగ్లాను బద్దలు కొడుదాం.. ఇందుకు మనం కత్తి పట్టాల్సిన పనిలేదు నోరు విప్పుదాం.. వారి దోపిడీని వివరిద్దాం అని వివరించారు. వేలకోట్ల కాంట్రాక్టులను దక్కించుకొని దోపిడీ చేస్తున్నారన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రి ఫోన్‌చేస్తే మీ ఇం టిముందు వాలిపోతానని హామీ ఇచ్చారు. దేశంలో 14లక్షల ఉద్యోగాలుంటే అందులో 6శాతం మంది కూడ బీసీ లు లేరని వివరించారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గట్టుతిమ్మప్ప, అంపయ్య. రామలింగేశ్వర కాంమ్లే, బల్గెర నారాయణ రెడ్డి, గణేష్, రాములు, బీజాపురం ఆనంద్, శేషంపల్లి నర్సింహులు, అభిలాష్, వాల్మీకి, వినోదాచారి, మన్యం, బికె వెంకటేష్, అచ్చన్నగౌడ్, శ్రీధర్ గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

పెంట్లవెల్లి: కృష్ణానదినుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం జటప్రోల్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రైతు కమిటీ ఆధ్వర్యంలో ఐదుగురితో కమిటీని ఏర్పాటుచేశారు. ఎవరైనా ఇసుకను తరలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచX నూర్ పాష, రైతు కమిటీ నాయకులు నాగి రెడ్డి, విఆర్వో కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్X స్కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలి

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): సమయ పాలన ప్రకారం ముక్కిడిగుండం గ్రామానికి బస్సులను నడపాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నల్లవెల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపో అధికారులకు బస్సులను నడపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కిడిగుండం, నార్లాపూర్, లచ్చనాయక్‌తండా, గేమ్యానాయక్‌తండా, సున్నపుతండా, వడ్డేగుడిసెలు, బోడబండతండా, ఎల్లూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సులు సమయపాలనకు రాకపోవడంతో విద్యార్థులు బడులకు చేరుకోలేకుంటున్నార న్నారు. ఆయా గ్రామాలకు ప్రతిరోజు ఉదయం 6కు, 8కు, 10గంటలకు సాయంత్రం 5కు, రాత్రి 7గంటలకు బస్సులు నడపాలని వారు కోరారు. సోమవారం నుంచి బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుటాం అని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజు, గ్రామస్థులు మణినాయక్, రాములు, నరేష్, శంకర్, రాము, మల్లయ్య, కురుమయ్య, రామకృష్ణ, నరేందర్, నాగరాజు, మల్లేష్, రమేష్, అంజనేయులు, ఆశన్న, కొంగరిబాబు, సాయికుమార్, పరమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ సంక్షేమ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి'

కొల్లాపూర్ రూరల్: బాధ్యతాయుత పోస్టులో ఉండి పబ్లిక్‌గా బార్‌లో కాంట్రాక్టర్లతో కలిసి మద్యం సేవించిన జిల్లా మైనార్టీ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్ఐ రాజేశ్వరికి ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, రవిలతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వసతిగృహాలకు సరఫరా చేసేవారితో కుమ్మక్కు కావడంతోనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాక తక్షణమే వసతిగృహాల్లో భోజన మెనూపై విజిలెX్స అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకుదిగుతామని వారు హెచ్చరించారు.

విద్యార్థులకు పతంజలి శీతలపానీయాల పంపిణీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్X ఉన్నత పాఠశాలలో రుబెల్లా టీకాలు వేయించుకున్న విద్యార్థులకు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు అర్జునX గౌడ్ శుక్రవారం ఆ సమితి శీతలపానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్‌దేవ్‌బాబా ఆదేశం మేరకు రుబెల్లా వ్యాధి టీకాలు వేయించుకున్న ప్రతి విద్యార్థికి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచX కోట్ల సురేందర్ ఎంపీటీసీ పల్లె నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌గౌడ్, వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ హన్మంతX, ఉపాధ్యాయులు నరసింహ, మధు సూధనX శర్మ తదితరులు పాల్గొన్నారు.

'కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలి'

పెంట్లవెల్లి: కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని గంటలకు తగు గుర్తింపు ఇచ్చి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియనX నాయకులు సయ్యద్‌పాష, శేఖర్, జాఫర్, కిషోర్, ఆస్మద్దిX తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాప్‌లపై ఆకస్మిక తనిఖీ

కొల్లాపూర్: పట్టణంలోని ఎరువుల షాప్‌లపై శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. శబరి ఫర్టిలైజర్, మన గ్రోమోర్ షాప్‌ల్లో రికార్డులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఎరువులను విక్రయిస్తే రైతులకు తప్పనిసరిగా రశీదివ్వాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస్‌రాజ్, కొల్లాపూర్ ఏడీఏ రవి నాయక్, కొల్లాపూర్ ఏవో నాగరాజు, వంగూరు ఏవో తనూజ, వెల్దండ ఏవో మంజుల, పెంట్లవెల్లి ఏవో నరేష్‌లు ఉన్నారు.

పెంట్లవెల్లిలో:

మండల కేంద్రంలోని పర్టీలైజర్ షాఫ్‌లల్లో శుక్రవారం కొల్లాపూర్ ఏడిఏ అధికారి రవి, కల్వకుర్తి ఏడిఏ శ్రీనివాస రాజులు ఆకస్మీక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు నాణ్యత లోపించ రాదు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మంజుల, నరేష్, తనూజ పాల్గొన్నారు.

అందుబాటులో జింకు సల్ఫేట్

కోడేరు: మండల వ్యవసాయ కార్యాలయంలో జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 2.5 టన్నులు జింకు సల్ఫేట్ వచ్చిందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- కొల్లాపూర్‌లో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ
- పాపన్నకు నాయకుల ఘన నివాళి



కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీలో గౌడ సంఘం నాయకులు



పెద్దకొత్తపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కొల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడసంఘం నాయకులు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణకు చేరుకుని అక్కడ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జేవి.రామారావు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులకు న్యాయం చేయాలని, ఆర్థిక, రాజకీయ, ఉపాధి రంగాల్లో వెనకబడిన గౌడ కులస్తులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లను సభలో వ్యక్త పరిచారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దగాడల సుదర్శనX గౌడ్, గౌరవ సలహాదారు పి.వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదనX గౌడ్, నాయకులు పుల్లయ్యగౌడ్, నాగరాజు గౌడ్, శ్రీదేవిగౌడ్, నరేందర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ఉశన్న గౌడ్, రామనX గౌడ్, ఉమాపతిగౌడ్, గోవింద్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

అర్హులైన కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ వరిదేల కల్లు సొసైటీ సభ్యులు శుక్రవారం ఆర్ఐ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు ఐదు వేల రూపాయల పింఛనX సౌకర్యం కల్పించాలని, మరణించిన గీతకార్మికుడి భార్యకు రూ.3వేలు పింఛనX ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేషనX నుండి లోనX సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళ్లు అర్పించారు. పబ నాగరాజుగౌడ్, మాచ ర్ల చంద్రయ్యగౌడ్, పబ బాలయ్యగౌడ్, గౌరం వెంకటయ్య గౌడ్, రసాల శ్రీనివాస్‌గౌడ్, సురగౌని సురేందర్‌గౌడ్, పబ ఎల్లగౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

పెద్దకొత్తపల్లి: ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గీతకార్మిక సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గౌడ కులస్తుల తలరాతలు మారడం లేదన్నారు. గౌడ కులస్తులు హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అశోక్‌గౌడ్, బక్కన్నగౌడ్, ఉదయ్ గౌడ్, వెంకటేశ్వరగౌడ్, నాగరాజుగౌడ్, రామ్ చందర్‌గౌడ్, రాజుగౌడ్, బాబుగౌడ్, శంకర్ గౌడ్, మోహనX గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.



మైలారంలో పాపన్నకు నివాళి అర్పిస్తున్న రామనX గౌడ్, భాస్కర్‌గౌడ్

పిల్లలకు టీకాలు వేయించాలి

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15 ఏండ్ల పిల్లలందరికి రుబెల్లా టీకాలను వేయించాలని ఎంపీపీ వెంకటేశ్వరావు, జడ్పీటీసీ సింగారం వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో యంఈవో శ్రీనివాసులు, మండల వైద్యాధికారి మౌనిక, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శారధ, ఎఎనX ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింల ఓటు బ్యాంకు కోసం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైన టీఆర్ఎస్ ప్రభుత్వం విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సిద్దార్థ, రాజు, శివ, రాములు, రమేష్ రాథోడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్‌నంద శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రవీణ్, మల్లేష్, సాయి, నరసింహ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ వెంకటరమణ



పెంట్ల వెల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని తహసీల్దార్ వెంకటరమణ శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

రేషన్‌బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం..?

బియ్యం పంపిణీలో ఇప్పటివరకు ఎలాంటి అక్రమాలు జరగలేదు. అక్రమాలకు తావు లేకుండా ప్రతి నెల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అప్పుడప్పుడు రేషనX షాప్‌లపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న ఫిర్యాదులపై ఎలా స్పందిస్తారు..?

కృష్ణానదినుంచి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఎవరైన తరలిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామ రైతు కమిటీ సభ్యులకు తెలిపాం. అదేవిధంగా వీఆర్వో, వీఆర్ఏలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను పరిష్కారం చేస్తున్నారా..?

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యను పరిష్కారం చేస్తున్నాం. అలాగే రైతులు సమస్యలపై కార్యాలయానికి వస్తే వీఆర్వోకు దరఖాస్తు ఇచ్చి వారి సమస్యను పరిష్కరిస్తున్నాం.

సిబ్బంది కొరత ఎలా ఉంది..?

సిబ్బంది కొరత కార్యాలయంలో చాల ఉంది. ఇంకా ఐదుగురు వీఆర్వోలు, ఒక సీనియర్ అసిస్టెంట్‌ను నియమించాలి. సిబ్బంది కొరత ఉన్నా ప్రజలనుంచి వచ్చే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తునే ఉన్నాం.

స్టాఫ్ రిపోర్టర్	998541 1502
పీసీ ఇన్‌చార్జి	998541 0921
వైద్యవిభాగం	95739 56521
వ్యవసాయం	98663 96565
వనపర్తిక్రైం	89855 34383
పురపాలకం	94410 24635
గోపాల్‌పేట	9440766142
ఖిల్లాఘనపురం	9704455456

సినిమా గైడ్



బృందావన్	: గౌతమ్‌నందా
శ్రీరామ	: జయజానకీనాయక
శ్రీనివాస	: ఫిదా
శ్రీవెంకటేశ్వర	: నేనేరాజునేనుమంత్రి
శ్రీరంగ	: లై

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కారకకాయ	40	ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	40
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	40	క్యాలీఫ్లవర్	40

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	- 9000101531
ఎంపీడీవో	- 8008901099
వ్యవసాయాధికారి	- 7288894325
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 9100121978
పీఆర్‌ఏఈ	- 9052818476
ఐబీ ఏఈ	- 9701375942
పశువైద్యాధికారి	- 7702771430
ఎస్సై	- 9440904757
ఏపీవో	- 7095505100
ఏపీఎం	- 8790990879
ఎంఈవో	- 9550414427

వెలగని వీధి దీపాలు

- మున్నాళ్ళ ముచ్చటగా మారిన వైనం
- లక్షలు ఖర్చు చేశారు...లక్ష్యాన్ని మరిచారు
- అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థుల ఆరోపణ



మండల కేంద్రంలో వెలగని ఆకాశదీపాలు

ఖిల్లాఘనపురం: ఖిల్లాలోని ఆకాశ దీపాలు వెలగడం లేదు. లక్షలు ఖర్చు చేశారు కానీ అధికారులు మాత్రం లక్ష్యాన్ని మరిచారు. కేంద్రంతో పాటు మండలంలోని అల్లమాయపల్లి, తిరుమలాయపల్లి తదితర గ్రామాలలో హైమాక్స్ వీధిదీపాలను గత 13ఏళ్ళ క్రితం ఏర్పాటు చేశారు. కానీ వీధి దీపాల సొగసులు మున్నాళ్ళ ముచ్చటగానే మారాయి. చీకటి పడితే చాలు మండల కేంద్రం అంధకారం అవుతుంది. గ్రామాలలో కనీసం ట్యూబ్‌లైట్లన్న వేస్తున్నారు కానీ మండల కేంద్రం తండాలకన్న అధ్వానంగా మారింది. సరియైన వెలుతురు లేక మండల కేంద్రంలో దొంగతనాలు అధికమవుతున్నాయి. గతంలో రెండు వ్యాపార దుకాణాలు గుర్తు తెలియని దుండగులు తగులబెట్టారు. సెల్‌ఫోన్ దుకాణంలో గోడకు రంధ్రం చేసి సామాగ్రిని దొంగిలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వీధి దీపాలను పునరుద్ధరించి, గ్రామంలో వెలుతురు ఇవ్వాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

మున్నాళ్ళ ముచ్చటేనా



వీధిదీపాలు మున్నాళ్ళ ముచ్చటగానే మారాయి. రాత్రివేళలో మండల ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు. గ్రామానికి దూరంగా ఉండే తండాలే నయం. మండల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

● ప్రతాప్, ఘనపురం నివాసి

అధికారులే పట్టించుకోవాలి



వీధిదీపాలు కొన్ని రోజులకే పరిమితమయ్యాయి. అధికారులు దృష్టి పెట్టక, అడిగేవారు లేక కొన్ని ఏళ్ళ తరబడి చీకట్లో ఉంటున్నాం. ఇప్పటికైన అధికారులు పట్టించుకుని వీధిదీపాలకు మరమ్మత్తులు చేసి మండల ప్రజలకు వెలుతురును ఇవ్వాలి.

● చెన్నయ్య, ఘనపురం నివాసి

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

వనపర్తి టౌన్: సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి జిల్లా అధ్యక్షుడు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆయన విగ్రహాలను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నందిమల్ల అశోక్, గట్టుయాదవ్, కౌన్సిలర్‌లు ఉంగ్లం తిరుమల్, వాకిటి శ్రీధర్, జేఏసీ నాయకులు వేణుగోపాల్, రాజారాంప్రకాష్, యూసూఫ్, వెంకటయ్య, చంద్రయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, రామస్వామిగౌడ్, రామన్‌గౌడ్, రాజగౌడ్ పాల్గొన్నారు. గౌడ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో గౌడ ఉద్యోగ సంఘం నాయకులు ఈశ్వరయ్యగౌడ్, ఆర్ఎస్ఎన్ గౌడ్, కృష్ణయ్యగౌడ్, వెంకటన్నగౌడ్,నారాయణగౌడ్, సురేందర్‌గౌడ్, మేఘశ్యామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన నిరంజన్‌రెడ్డి


చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి పరామర్శించారు. పెబ్బేరు మండలం తిప్పాయిపల్లికి చెందిన రాములు, పాన్‌గల్ మండల కేంద్రానికి చెందిన మునీర్, వనపర్తి మండల నాగవరం గ్రామానికి చెందిన ప్రభాకర్‌లు వివిధ చికిత్సలు పొందుతున్నారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

డీఎంహెచ్‌వోకు కౌన్సిలర్ ఫిర్యాదు

వనపర్తి టౌన్: ప్రభుత్వ కార్యక్రమాలలో తన వార్డులో నిర్వహిస్తూ ఆహ్వానం పలకకుండా ప్రోటోకాల్ పాటించడం లేదని 13వ వార్డు కౌన్సిలర్ నందిమల్ల శారద శుక్రవారం డీఎంహెచ్‌వో శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. గురువారం జడ్పీ బాలికల పాఠశాలలో మీజిల్స్ రుబెల్లా కార్యక్రమం కలెక్టర్, ఎమ్మెల్యేలతో నిర్వహించి వార్డు కౌన్సిలర్ అయిన నన్ను పిలవలేదని అన్నారు. వార్డులో ప్రజలకు, పిల్లలకు వైద్యసేవలు అందించే వైద్యాధికారులు మమ్మల్ని విస్మరించడం అవమానకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, ఎన్. రమేష్, కృష్ణయ్యయాదవ్, ఎండీ. గౌస్ పాల్గొన్నారు.

రోడ్డుపై టీస్టాల్ ఎత్తివేయాలని ఫిర్యాదు

వనపర్తిటౌన్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు బండార్ నగర్ వైపు వెళ్లే దారిలో రోడ్డుపై కొందరు టీ స్టాల్ ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని కాలనీవాసులు పట్టణ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. చిన్నగా ఉన్న ఆరోడ్డులో బస్టాండ్‌కు ఇతర ప్రాంతాలకు కాలనీవాసులు వెళ్తుంటారని, పక్కనే ప్రైవేటు పాఠశాల ఉందని టీ స్టాల్ ఏర్పాటు వల్ల తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీవాసులు ప్రవీణ్, సత్యారెడ్డి, ఖలీల్, తిరుపతి, ప్రశాత్, నవీన్‌లు అన్నారు. వెంటనే తొలగించాలని కోరారు.

20న బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం

వనపర్తి అర్బన్: బీజేవైఎం జిల్లా కార్యదర్శి సమావేశం ఈ నెల 20న వనపర్తి పట్టణంలోని లక్ష్మీ క్రిష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మోహన్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జాతీయ బీజేవైఎం కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని బీజేవైఎం పదాధికారులు, మండలంలోని మండల అధ్యక్షులు, ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాలన్నారు.

దేశ సంప్రదాయాలకు ప్రతీక చేనేత వస్త్రాలు

- చేనేత వస్త్ర ప్రదర్శనశాలను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే


చేనేత చీరలను ఆసక్తిగా తిలకిస్తున్న కలెక్టర్

వనపర్తిటౌన్: భారతదేశ సాంస్కృతిక, సంప్రదాయాలకు చేనేత వస్త్రాలు, హస్తకళలు ప్రత్యేకతలని జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి, ఎమ్మెల్యే చిన్నారెడ్డిలు అన్నారు. కళాభారతి చేనేత హస్త కళా మేళా ప్రదర్శనశాలను శుక్రవారం వెంకటేశ్వర ఆలయంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనశాలను అందులో ఉన్న వస్త్రాలను, హస్తకళను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కళాకారులను ప్రోత్సహిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ సంస్కృతిలో అంతర్భాగమైన హస్తకళలు చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ఒకప్పుడు ఎంతో ప్రాధాన్యం ఉండేదని ఆ ప్రాధాన్యాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. శ్రీ కళాభారతి హస్త కళా, చేనేత కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కనుమరుగవుతున్న హస్తకళలను అందుబాటులోకి తెచ్చి ఎంతో మంది జీవనోపాధి కల్పించడం అభినందనీయమన్నారు. ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, మంగళగిరి, చీరాల వస్త్రాలను సరసమైన ధరలకే అమ్మి వినియోగదారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, కాంగ్రెస్ మహిళ నాయకురాలు ధనలక్ష్మి, డీసీసీ కార్యదర్శి రాగివేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి డి.కిరణ్‌కుమార్, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

పిల్లలందరికీ రుబెల్లా టీకాలు ఇవ్వాలి

గోపాల్‌పేట: 9 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలు ఇప్పించాలని డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి డాక్టర్ దీపక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు రుబెల్లా టీకాలను వేశారు. రెండు రోజులుగా జరుగుతున్న ఎంఆర్ కార్యక్రమాన్ని డాక్టర్ దీపక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి దీపక్ మాట్లాడారు. అనంతరం డబ్ల్యూహెచ్‌వో, డీఎంహెచ్‌వో శ్రీనివాసులు విద్యార్థులకు టీకాలను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఆర్‌కేఎస్‌కే టెం, కమ్యూనిటీ హెల్త్ అధికారి విష్ణువర్ధన్‌గౌడ్, హెచ్ఈవో సాలమాన్, హెచ్ఈవో సాయిరెడ్డి, శివకుమార్, సూపర్‌వైజర్ నిరంజన్, హెచ్ఎం శౌరీ సిబ్బంది ఉన్నారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న డీఎంహెచ్‌వో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- రామక్రిష్ణ, మహ్మద్ హుస్సేన్‌పల్లి, పంచాయతీ కార్యదర్శి



ఖిల్లా ఘన పురం: తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మహ్మద్ హుస్సేన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

గ్రామంలో తాగునీటి సమస్య ఎలా ఉంది..?

గ్రామంలో తాగునీటి ట్యాంకు 40వేల లీటర్ల కెపాసిటీ గలది ఒకే ట్యాంకు ఉంది. మినీ ట్యాంకులు 2 ఉన్నాయి. 4 బోరుబావులకు గాను రెండు బోరుబావులు ఎండిపోయాయి. ఏప్రిల్ మాసంలో ట్యాంకర్లు అవసరమవుతాయి.

పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

గ్రామంలో ప్రతిరోజు మురుగుకాలువలు శుభ్రపరిచేందుకు ఇద్దరు కార్మికులను నియమించాం. డంపింగ్‌యార్డు నిర్మాణాలు చేపడుతున్నాం. చెత్త చెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయి..?

పారిశుధ్యంలో భాగంగా గ్రామంలో 351 మరుగు దొడ్ల నిర్మాణాలకు 307 పూర్తి చేశాం. 177 ఇంకుడుగుంతల నిర్మాణాలకు నిర్మిస్తాం.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..................
2. SGNI ▸..................
3. FTLI ▸..................
4. CPYO ▸..................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..................
2. వేశంమాస ▸..................
3. కాగారారం ▸..................
4. వాదేయంల ▸..................

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

World Photography Day

స్మైల్ ప్లీజ్







ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైసెఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.


- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.



ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

చుక్కలు కలపండి




ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music editing sound reports voice weather sports announce



జవాబులు


చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి
18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Pandιti Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B
32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E
33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K
34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J
35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A
36. P అంటే x. Q అంటే ÷. R అంటే -. S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై దయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F
40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ		
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి		
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ		
4) ఎ	10) బి	16) డి	24) డి	32) డి	40) ఎ		
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి		
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ		
		19) సి	27) సి	35) డి	43) సి		
		20) బి	28) ఎ	36) బి	44) బి		

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
